JAGRAN జోష్
పరీక్ష సిద్ధపాటు సులభతరం
No.1 Indian Education Website

www.jagranjosh.com

# కరెంట్ అఫైర్స్

## డిసెంబర్ 2014

Free Edition

# చట్టాలు & సవరణలు

- బొగ్గు గనుల (స్పెషల్ ప్రొవిజన్స్) ఆర్డినెన్స్
- రాజ్యాంగ (122వ సవరణ) బిల్లు 2014
- ప్రభుత్వ స్థలాల సవరణ బిల్లు (ఆక్రమణల తొలగింపు) 2014
- రద్దు మరియు సవరణ (రెండవ) బిల్లు 2014






భారత్-రష్యా



15వ వార్షిక సదస్సు

- ఎబోలా యోధులు: టైమ్స్ పర్సన్ ఆఫ్ ది ఇయర్ 2014
- 2014 కబడ్డీ ప్రపంచకప్
- టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్‌గా ఘంటా చక్రపాణి

# ముందుమాట

కరెంట్ అఫైర్స్ డిసెంబర్ 2014 ఈ-బుక్, నవంబర్ నెలలో జరిగిన కరెంట్ అఫైర్స్ (వర్తమాన అంశాలు )ను అందిస్తుంది. ఐఎఎస్, పిసిఎస్, ఎస్.ఎస్.సి, బ్యాంకింగ్, ఎంబిఎ లాంటి ఏ పోటీ పరీక్షలలోనైనా కరెంట్ అఫైర్స్ ఒక కీలకమైన భాగం. కరెంట్ అఫైర్స్ విభాగానికి సరిగా సిద్ధపడక పోవడమే చాలామంది అభ్యర్థుల వైఫల్యానికి ప్రధాన కారణం. ఇది అభ్యర్థులకు తెలిసినప్పటికీ వివిధ పోటీ పరీక్షలకు కరెంట్ అఫైర్స్ విభాగం ఎలా సిద్ధపడాలో తెలియక గందరగోళ పడుతుంటారు. అలాంటి సందేహాలు మరియు గందరగోళాన్ని నివృత్తి చేయడానికే **JAGRANJOSH.COM** ఈ ఈ-బుక్ ఆలోచనతో మీ ముందుకు వచ్చింది. కరెంట్ అఫైర్స్ విభాగం చాలా విస్తృతమైనది , అయినప్పటికీ 2014 డిసెంబర్ నెలలో సాధ్యమయ్యే అన్ని కరెంట్ అఫైర్స్ ను సేకరించడం జరిగింది.వివిధ పోటీ పరీక్షల అవసరాలను దృష్టిలో పెట్టుకుని, వాటికి తగ్గట్టుగా కరెంట్ అఫైర్స్ డిసెంబర్ 2014, ఈ-బుక్ వివిధ విభాగాలుగా విభజించబడింది . అంతర్జాతీయం , జాతీయం, ఆర్ధికరంగం , పర్యావరణం మరియు జీవావరణ వ్యవస్థ, సైన్స్ & టెక్నాలజీ, కార్పొరేట్, క్రీడలు, రాష్ట్రాలు, మరియు న్యూస్ కాప్సూల్ వంటి విభాగాలుగా సమగ్ర వార్తలు, తేదిలవారిగా అమర్చబడి అందించబడ్డాయి .

అక్కడక్కడా కొన్ని విచలనాలు ఉన్నప్పటికీ, కేవలం అవి ప్రతి విభాగంలోనూ అత్యంత ముఖ్యమైన కరెంట్ అఫైర్స్ వార్తలకు ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశంతో చేసినవే. చదివిన వార్త, సుదీర్ఘకాలం పాఠకుల మనస్సుల్లో ఉండే విధంగా ఒక ఖచ్చితమైన ప్రణాళికతో ఈ కరెంట్ అఫైర్స్ ఇవ్వబడినవి . అభ్యర్థులు, పరీక్ష సమయంలో ముఖ్యమైన సంఘటనలు గురించుకునేందుకు సహాయపడే విధంగా, అవసరమైన ప్రతి వార్తాంశం యొక్క నేపధ్యం మరియు విశ్లేషణ అందించబడింది .

---

Copyright ©Jagranjosh.com

All rights reserved. No part or the whole of this eBook may be copied, reproduced, stored in retrieval system or transmitted and/or cited anywhere in any form or by any means (electronic, mechanical, photocopying, recording or otherwise), without the written permission of the copyright owner. If any misconduct comes in knowledge or brought in notice, strict action will be taken.

Disclaimer

Readers are requested to verify/cross-check up to their satisfaction themselves about the advertisements, advertorials, and external contents. If any miss-happening, ill result, mass depletion or any similar incident occurs due to any information cited or referenced in this e-book, Editor, Director/s, employees of Jagranjosh.com can't be held liable/ responsible in any matter whatsoever. No responsibilities lie as well in case of the advertisements, advertorials, and external contents.

## విషయ సూచిక పేజీ

ముందుమాట ....................................................................................................................2

ఈ నెలలోని ముఖ్యవార్తలు....................................................................................................6

బొగ్గు గనుల (స్పెషల్ ప్రొవిజన్స్) ఆర్డినెన్స్ పై రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ సంతకం.......................................................... 6

లోక్సభలో 2014, రాజ్యాంగ (122వ సవరణ) బిల్లును ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం.................................................. 6

మోటార్ వెహికల్స్ (సవరణ) బిల్లు, 2014కు లోక్సభ ఆమోదం.................................................................................. 7

2014 ప్రభుత్వ స్థలాల (ఆక్రమణల తొలగింపు) సవరణ బిల్లుకు లోక్సభ ఆమోదం ..................................................... 7

2014 రద్దు మరియు సవరణ (రెండవ) బిల్లుకు లోక్సభ ఆమోదం .............................................................................. 8

విమాన హైజాకర్లకు కఠిన శిక్షలు విధించే 2014 యాంటి హైజాకింగ్ బిల్లుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం ................................ 9

న్యూఢిల్లీ లో ఇరుదేశాల 15వ వార్షిక సదస్సులో 20 ఒప్పందాలపై సంతకాలు చేసిన భారత్-రష్యా........................................ 9

2014 టైమ్స్ పర్సన్ గా ఎబోలా యోధులను పేర్కొన్న టైం మ్యాగజీన్ ........................................................................ 10

టీఎస్పీఎస్సీ చైర్మన్గా ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి నియామకం............................................................................. 10

2014 కబడ్డీ ప్రపంచకప్ పురుషుల/మహిళల టైటిళ్ళను గెలిచిన భారత్ .................................................................... 10

అంతర్జాతీయం | ప్రపంచం – INTERNATIONAL ..................................................................................11

సరిహద్దు వాణిజ్యాన్ని పెంచేందుకు చైనా-నేపాల్ ఒప్పందం.................................................................................... 11

వంతెన నిర్మాణం పై ప్రాథమిక అధ్యయనం కోసం చైనా మాల్దీవుల అవగాహన ఒప్పందం ............................................... 11

జాతీయం|భారత్-NATIONAL|INDIA............................................................................................12

మదన్ మోహన్ మాలవ్య నేషనల్ మిషన్ ఆన్ టీచర్స్ అండ్ టీచింగ్ను ప్రారంభించిన ప్రధాని మోదీ................................. 12

భారత, బంగ్లాదేశ్ సరిహద్దులో కంచెను మూడు నెలల్లో పూర్తిచేయాలని సుప్రీంకోర్టు ఆదేశం............................................ 13

jagranjosh.com

NPPA నియంత్రణలోనికి 52 కొత్త మందులను తీసుకువచ్చిన కేంద్ర ప్రభుత్వం ...... 13

**న్యూస్ క్యాప్సుల్-NEWS CAPSULE ...... 14**

యష్ చోప్రా స్మారక పురస్కారాన్ని అందుకున్న అమితాబ్ బచ్చన్ ...... 14

డిసెంబర్ 24న జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం నిర్వహణ ...... 14

అటల్ బిహారి వాజ్ పెయి మరియు పండిట్ మదన్ మోహన్ మాలవ్యలకు భారతరత్న అవార్డు ...... 14

EXACTO: గాలిలో తన దిశ మార్చుకోగల బుల్లెట్ ...... 15

2014 సాహిత్య అకాడమీ అవార్డుల ప్రకటన ...... 15

డిసెంబర్ 18న ప్రపంచవ్యాప్తంగా మైనారిటీ హక్కుల దినోత్సవం నిర్వహణ ...... 15

2014 ప్రపంచ సుందరిగా ఎంపికైన దక్షిణాఫ్రికా సుందరి రోలీన్ స్ట్రాస్ ...... 16

డిసెంబర్ 10న విశ్వవ్యాప్తంగా మానవ హక్కుల దినోత్సవం నిర్వహణ ...... 16

**ఆర్థిక రంగం-ECONOMY ...... 17**

ఐ.ఎఫ్.సి.ఐ లో ప్రభుత్వ వాటాను 51 శాతానికి పెంచడానికి ఆమోదం తెలిపిన కేంద్ర క్యాబినెట్ ...... 17

తేయాకు అభివృద్ధి మరియు ప్రోత్సాహ పథకం అమలుకు ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటి ఆమోదం ...... 17

రక్షణ, రైల్వే రంగాల్లో సవరించిన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విధానాన్ని ప్రకటించిన ఆర్.బి.ఐ ...... 18

2013 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల) సవరణ (బిల్లుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం ...... 18

**క్రీడలు-SPORTS ...... 19**

రియో 2016 ఒలింపిక్స్, పారాలింపిక్ క్రీడల మస్కట్ల నామకరణం ...... 19

2014 అంధుల క్రికెట్ వరల్డ్ కప్ గెల్చిన భారత అంధుల క్రికెట్ టీం ...... 19

**సైన్స్ మరియు టెక్నాలజీ-SCIENCE AND TECHNOLOGY ...... 20**

శ్రీహరికోట నుండి జీఎస్ఎల్వీ మార్క్-III-Xను విజయవంతంగా ప్రయోగించిన ఇస్రో ...... 20

భారత సమాచార ఉపగ్రహం జీ శాట్-16 పరీక్ష విజయవంతం ...... 21

ప్రపంచంలో అత్యంత వేగవంతమైన 2డి కెమెరాను అభివృద్ధి చేసిన పరిశోధకులు ...... 21

**కార్పొరేట్-CORPORATE ...... 22**

రేడియో సిటీని కొనుగోలు చేసిన జాగరణ్ ప్రకాషణ్ లిమిటెడ్ ...... 22

'బ్యాంక్ ఆప్ కి ముట్టి మే' నినాదంతో మొబైల్ బ్యాంకింగ్‌ను ప్రారంభించిన హెచ్.డి.ఎఫ్.సి బ్యాంకు ...... 22

ఈ కామర్స్ పోర్టల్‌ను ప్రారంభించిన కో ఆప్టెక్స్.......... 23
అమెరికన్ ఎక్స్ప్రెస్ సౌజన్యంతో భారతదేశపు మొదటి పారదర్శక క్రెడిట్ కార్డును ఆరంభించిన ఐసిఐసిఐ బ్యాంక్.......... 23
3000 కోట్ల రూపాయలతో 540 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంటును చేజిక్కించుకున్న టాటా పవర్.......... 23
నైరుతి ఆసియాకు శామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ అధ్యక్షునిగా హ్యున్ చిల్ హోంగ్ నియామకం .......... 24
ఫ్యూచర్ గ్రూప్ భాగస్వామ్యంతో స్టైల్ అప్ అనే క్రెడిట్ కార్డును విడుదల చేసిన ఎస్.బి.ఐ కార్డ్స్ .......... 24

**పర్యావరణం మరియు జీవావరణ వ్యవస్థ-ECOLOGY & ENVIRONMENT SCIENCE.......... 25**

సుందర్బన్ అడవుల శుద్ధీకరణకు అంతర్జాతీయ నిపుణుల బృందం .......... 25
వాతావరణ మార్పుల పై మొబైల్ అప్స్ ప్రాజెక్టును ప్రారంభించిన WWF ఇండియా.......... 25
మానవ ప్రేరిత పారిశ్రామిక వ్యర్థాలవల్ల మహాసముద్రాలు అమ్లీకరణం .......... 26
యునైటెడ్ కింగ్డమ్ లో మొదటి జీవ ఇంధన ఆధారిత బస్సు ప్రారంభం .......... 26

**రాష్ట్రం-STATE.......... 27**

జార్ఖండ్ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా రఘువర్ దాస్ ప్రమాణ స్వీకారం .......... 27
2014 జార్ఖండ్ శాసనసభ ఎన్నికల ఫలితాల విడుదల .......... 27
తెల్ల రేషన్ కార్డుదారులకు సంక్రాంతి కానుకగా ఉచిత పౌష్టికాహారం ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం .......... 27

**FEEDBACK.......... 28**

jagranjosh.com

# ఈ నెలలోని ముఖ్యవార్తలు

## బొగ్గు గనుల (స్పెషల్ ప్రొవిజన్స్) ఆర్డినెన్స్ పై రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ సంతకం

రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ 26 డిసెంబర్ 2014న బొగ్గు బ్లాకుల ఈ వేలంను సులభతరం చేసే బొగ్గు గనుల (స్పెషల్ ప్రొవిజన్స్) ఆర్డినెన్స్ పై సంతకం చేశారు. ఆయన రాజ్యాంగం యొక్క ఆర్టికల్ 123 ప్రకారం ఈ ఆర్డినెన్స్ పై సంతకం చేశారు. గతంలో కేంద్ర కేబినెట్, ప్రైవేట్ సంస్థలకు బొగ్గు బ్లాకుల క్యాప్టివ్ వినియోగానికి ఈ-వేలాన్ని సులభతరం చేసి మరియు రాష్ట్ర మరియు కేంద్ర పబ్లిక్ రంగ సంస్థలు (పి.ఎస్.యూ)లకు నేరుగా గనుల కేటాయింపును నిర్ణయించే ఆర్డినెన్స్ యొక్క పునః వ్యాపింపజేయడాన్ని ఆమోదించింది.

2014 పార్లమెంట్ శీతాకాల సమావేశాలలో బొగ్గు బ్లాకుల ఆర్డినెన్స్ (శాసనం), బొగ్గు గనుల (స్పెషల్ ప్రొవిజన్స్) బిల్లు యొక్క పునః వ్యాపింపజేయడాన్ని కేంద్ర ప్రభుత్వం రాజ్యసభలో ఆమోదింప లేకపోయిన తర్వాత, కేంద్ర క్యాబినెట్ దీనిని ఆమోదించింది. బొగ్గు గనుల (స్పెషల్ ప్రొవిజన్స్) బిల్లు, 2014ను లోక్ సభ ఆమోదించింది. ఈ ఆర్డినెన్స్ యొక్క పునః వ్యాపింపజేయడం ద్వారా కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ మొదటి దశలో, వేలం ద్వారా 65 గనులతో సహా మొత్తం 101 గనుల ఆమోదానికి అనుమతిస్తుంది. ఈ గనులను ఉక్కు, సిమెంట్ వంటి రంగాలకు కేటాయిస్తారు. 36 బొగ్గు బ్లాకులను నేరుగా రాష్ట్ర యాజమాన్య సంస్థలకు కేటాయిస్తారు.

## లోక్ సభలో 2014 , రాజ్యాంగ (122 వ సవరణ ) బిల్లును ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం

కేంద్ర ప్రభుత్వం, 19 డిసెంబర్ 2014న లోక్‌సభలో **2014 రాజ్యాంగ (122వ సవరణ)బిల్లును** ప్రవేశపెట్టింది. ఈ బిల్లు భారతదేశంలో వస్తుసేవల పన్ను (**గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్**) వ్యవస్థను సులభతరం చేయనుంది.

ఈ 122వ రాజ్యాంగ సవరణ బిల్లు **అధికరణలు 246ఏ, 269ఏ**, మరియు **అధికరణ 279ఏ** లను కలుపుకుని 2003, రాజ్యాంగం (88వ సవరణ) చట్టం, ద్వారా చేర్చబడిన ఆర్టికల్ (అధికరణ) 268ఏ ను తొలగించనుంది. ఈ బిల్లు, కేంద్ర జాబితాలో ఎంట్రీ 92 మరియు ఎంట్రీ 92సి ని మరియు ఏడవ షెడ్యూల్ లోని రాష్ట్ర

జాబితాలోని ఎంట్రీ 52, ఎంట్రీ 55ను తొలగించనుంది. ఈ బిల్లు, **248, 249, 250, 268, 269, 270, 271, 286, 366, 368 అధికరణలు** మరియు **ఆరవ షెడ్యూల్** లోని కేంద్ర జాబితాలోని **ఎంట్రీ 84**, మరియు **ఏడవ షెడ్యూల్** లోని రాష్ట్ర జాబితాలోని **ఎంట్రీ 54, ఎంట్రీ 62** లను సవరించనుంది.

**అధికరణల పూర్తి వివరాలకు** [ఇక్కడ క్లిక్ చేయండి.]

## మోటార్ వెహికల్స్ (సవరణ) బిల్లు, 2014 కు లోక్ సభ ఆమోదం

దిగువ సభ అయిన లోక్‌సభ, 18 డిసెంబర్ 2014న మోటార్ వెహికల్స్ (సవరణ) బిల్లు, 2014ను ఆమోదించింది. ఈ- రిక్షాలను మోటార్ వెహికల్స్ చట్టం, 1988 పరిధిలో భాగం చేసి చట్టపరం చేసేందుకు గాను ఈ బిల్లును ఆమోదించారు.మోటార్ వెహికల్స్ (సవరణ) బిల్లు, 2014ను 15 డిసెంబర్ 2014న లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు, మోటార్ వెహికల్స్ చట్టం, 1988 కి సవరణలను చేసింది.

**ఈ బిల్లు యొక్క నిబంధనలు కోసం** [ఇక్కడ క్లిక్ చేయండి.]

## 2014 ప్రభుత్వ స్థలాల (ఆక్రమణల తొలగింపు) సవరణ బిల్లుకు లోక్ సభ ఆమోదం

ప్రభుత్వ స్థలాలలో అనధికారంగా ఉండేవారిని తొలగించేందుకు తలపెట్టిన సవరణ బిల్లును లోక్ సభ 15 డిసెంబర్ 2014న ఆమోదించింది. ఈ బిల్లు 2014 ప్రభుత్వ స్థలాల (అనధికారంగా ఉండేవారితొలగింపు) బిల్లులో సవరణలను కోరింది.

**2014 ప్రభుత్వ స్థలాల (అనధికారంగా ఉండేవారితొలగింపు) సవరణ బిల్లు యొక్కకేటాయింపులు:**

• ఈ బిల్లు 1971 చట్టంలోని 2, 4, 5, 7 మరియు 9 సెక్షన్లకు తగిన సవరణలు చేయడానికి ప్రతిపాదించింది.

• ఏ కంపెనీయైన దాని మూలధనంలో కేంద్రం లేదా రాష్ట్ర ప్రభుత్వం 51 శాతం వాటా కలిగిఉంటే అవి ప్రభుత్వఆస్తుల గానే పరిగణించడానికి ఈ బిల్లు ప్రతిపాదించింది.

jagranjosh.com

• అనధికార ఆక్రమణల గురించి సుప్రీంకోర్టు 2013 తీర్పులో ఇచ్చిన 20 సలహాలలో 18 వాటిని ఈ బిల్లులో ఉంచారు.

• ఈ బిల్లు, ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ మరియు భవిష్యత్తులో అభివృద్ధి చెంధనున్న ఇతర మెట్రో రైళ్ళను మరియు న్యూ ఢిల్లీ మున్సిపల్ కౌన్సిల్ యొక్క ఆస్తులను 1971 చట్టం పరిధిలోకి తీసుకుని వచ్చేందుకు ప్రయత్నిస్తుంది

**1971, ప్రభుత్వ స్థలాలలో (అనధికారంగా ఉండేవారి తొలగింపు) చట్టం యొక్క వివరాలకు, ఇక్కడ క్లిక్ చేయండి.**

## 2014 రద్దు మరియు సవరణ (రెండవ) బిల్లుకు లోక్‌సభ ఆమోదం

దేశంలోని కాలం చెల్లిన 90 సవరణ చట్టాలను రద్దు చేసేందుకు ఉద్దేశించిన 2014, రద్దు మరియు సవరణ (రెండవ) బిల్లును లోక్‌సభ 8 డిసెంబర్ 2014న ఆమోదించింది. మూజువాణి ఓటుతో ఈ బిల్లును ఆమోదించారు. ఈ బిల్లుద్వారా 90 సవరణ చట్టాలను రద్దుచేయగా, రెండు చట్టాలలో సవరణలు చేశారు. ప్రధాన చట్టాలను కాకుండా కేవలం సవరణ చట్టాలను రద్దు చేసేందుకు మాత్రమే ఈ బిల్లు ఉద్దేశించబడిందని ప్రకటిస్తూ 3 డిసెంబర్ 2014న న్యాయ శాఖ మంత్రి డి.వి.సదానంద గౌడ లోక్ సభలో ప్రవేశపెట్టారు.

**2014 రద్దు మరియు సవరణ (రెండవ) బిల్లు:**

• వాడుకలో లేని కొన్ని చట్టాలను తీసివేయడానికి మరియు కొన్నింటిలో సవరణలు చేయడానికి ఈ బిల్లు ఉద్దేశించబడింది.

• ఈ బిల్లులోని మొదటి షెడ్యూల్ లోగల 90 చట్టాలను రద్దు చేయనుండగా, అందులో 88 చట్టాలను సంపూర్తిగా రాద్దవనుండగా, రెండు చట్టాలు మార్పులు చెంది ప్రిన్సిపాల్ చర్యలలోకి విలీనం చేయబడ్డాయి.

• అంతేకాకుండా, 2008రైల్వేస్ (సవరణ) చట్టం, మరియు 2008 ఇండియన్ మారిటైం యూనివర్సిటీ చట్టం, దొర్లిన తప్పులను సవరించడానికి ఈ బిల్లు ప్రతిపాదించింది.

• కోర్టుల్లో కేసులు అదాలత్లు తగ్గించడానికి ఆర్బిట్రేషన్ చట్టం మరియు మోటార్ వాహనాలు చట్టంలో కొన్ని సవరణలు చేయడానికి ఈ బిల్లు ప్రతిపాదించింది.

JAGRAN జోష్ పరీక్ష సిద్ధపాటు సులభతరం No.1 Indian Education Website

## విమాన హైజాకర్లకు కఠిన శిక్షలు విధించే 2014 యాంటి హైజాకింగ్ బిల్లుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం

కేంద్ర క్యాబినెట్, 2 డిసెంబర్ 2014న ఒక సమగ్రమైన యాంటి హైజాకింగ్ బిల్లు 2014 ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ఈ బిల్లు, వ్యక్తులు మరియు భద్రతా సిబ్బంది యొక్క మరణం సంభవించిన పక్షంలో, హైజాకర్లకు మరణ దండనలతో కూడిన కఠిన శిక్షలను విధించనుంది.ఈ బిల్లు, పట్టుబడిన హైజాకర్లకు యావజ్జీవ శిక్షను విధించి, వారి చర, స్థిరాస్తులను జప్తు చేయటానికి అవకాశం కల్పిస్తుంది. ఈ బిల్లును, 2014 పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టనున్నారు. కేంద్ర క్యాబినెట్, యాంటి హైజాకింగ్ యాక్టు, 1982 (1994లో సవరించబడ్డ)ను ఉపసంహరించడానికి నిర్ణయించి, యాంటి హైజాకింగ్ సవరణ బిల్లు, 2010ను వెనక్కు తీసుకోనుంది. ఈ నిర్ణయాన్ని, ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన గల కేంద్ర క్యాబినెట్ సమావేశంలో తీసుకున్నారు.

**యాంటి హైజాకింగ్ (సవరణ) బిల్లు, 2010 కోసం ఇక్కడ క్లిక్ చేయండి.**

## న్యూఢిల్లీ లో ఇరుదేశాల 15వ వార్షిక సదస్సులో 20 ఒప్పందాలపై సంతకాలు చేసిన భారత్ -రష్యా

11 డిసెంబర్ 2014న భారతదేశం మరియు రష్యా, న్యూఢిల్లీలో జరిగిన 15వ భారత్-రష్యా వార్షిక సదస్సులో 20 ఒప్పందాలపై సంతకాలు చేశాయి. ఈ ఒప్పందాలపై, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మరియు భారతదేశంలో అధికారిక సందర్శనలో ఉన్న రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సమక్షంలో సంతకం చేశారు. ప్రభుత్వ విభాగాలు మధ్య ఎనిమిది ఒప్పందాలు మరియు అణు ఇంధనం, చమురు, గ్యాస్, ఆరోగ్య, పెట్టుబడి, మైనింగ్, మీడియా, పవన విద్యుత్ రంగాల్లో ప్రైవేట్ సంస్థలతో 12 ఒప్పందాలపై సంతకాలు జరిగాయి.

**సంతకాలు జరిగిన ఒప్పందాల జాబితా కోసం ఇక్కడ క్లిక్ చేయండి.**



jagranjosh.com

## 2014 టైమ్స్ పర్సన్ గా ఎబోలా యోధులను పేర్కొన్న టైం మ్యాగజీన్

ఎబోలా యోధులను సమిష్టిగా, టైమ్స్ పర్సన్ ఆఫ్ 2014గా 10 డిసెంబర్ 2014న టైం పత్రిక ప్రకటించింది. ఈ ప్రకటన, టైం మేనేజింగ్ ఎడిటర్ నాన్సీ గిబ్స్ చేశారు. ప్రపంచ నాయకులు, వ్యాపారవేత్తలు, ధైర్యం మరియు అలసిపోని చర్యలతో రికార్డు బద్దలకొట్టిన కళాకారులు, ప్రపంచ కాలయాపన కోసం దాని రక్షణ పెంచడానికి, వేలమందిని కాపాడటానికి జీవితాలను త్యాగం చేసి ఎబోలా వైరస్ వ్యాధి (EVD) మీద పోరాటం చేసినవంటి 50 మందితో కూడిన ప్రాధమిక జాబితలోనుండి వీరిని ఎంపిక చేశారు.

**పూర్తి వివరాలకు [ఇక్కడ క్లిక్ చేయండి.]**

## టీఎస్ పీఎస్సీ చైర్మన్ గా ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి నియామకం

తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) చైర్మన్‌గా ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి 17 డిసెంబర్ 2014న నియమితులయ్యారు. ఆయన టీఎస్‌పీఎస్సీ కు మొట్టమొదటి చైర్మన్‌గా గుర్తింపు పొందనున్నారు.కమిషన్ సభ్యులుగా తెలంగాణ ఉద్యోగ సంఘు నేత సీ విఠల్, ప్రముఖ విద్యావేత్త మతీనుద్దీన్ ఖాద్రీ, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బానోతు చంద్రావతిలను నియమించారు.

## 2014 కబడ్డీ ప్రపంచకప్ పురుషుల /మహిళల టైటిళ్ళను గెలిచిన భారత్

20 డిసెంబర్ 2014న 2014 కబడ్డీ ప్రపంచ కప్ పురుషుల మరియు మహిళల టైటిళ్ళను భారతదేశం గెలుచుకుంది. ఇవి ఐదవ కబడ్డీ ప్రపంచ కప్ పోటీలు. భారతదేశంలోని పంజాబ్ లోని జలంధర్ లోగల గురు గోబింద్ సింగ్ మల్టీపర్పస్ స్టేడియంలో జరిగిన ఫైనల్లో పురుషుల విభాగంలో పాకిస్థాన్ ను, మహిళల విభాగంలో న్యూజీలాండ్ ను భారత్ ఓడించింది. పురుషుల విభాగంలో ఇది నాల్గోవ టైటిల్ కాగా, మహిళల విభాగంలో ఏది వరుసుగా రెండవ టైటిల్.

**పూర్తి వివరాలకు [ఇక్కడ క్లిక్ చేయండి.]**

# అంతర్జాతీయం | ప్రపంచం – International

## సరిహద్దు వాణిజ్యాన్ని పెంచేందుకు చైనా-నేపాల్ ఒప్పందం

చైనా, నేపాల్ దేశాలు 23 డిసెంబర్ 2014న సరిహద్దు వాణిజ్యం కోసం తమ కరెన్సీల (ద్రవ్యం) ఉపయోగాన్ని విస్తరించేందుకు, ఒక ఒప్పందం పై సంతకం చేశాయి. ఈ ఒప్పందం పై, పీపుల్స్ బ్యాంకు ఆఫ్ ఇండియా (పిబిఓసి) మరియు నేపాల్ రాష్ట్ర బ్యాంకు (ఎన్.ఆర్.బి) సంతకాలు చేశాయి. ఈ ఒప్పందం ద్వైపాక్షిక వాణిజ్యాన్ని గణనీయంగా పెంచి, చైనా, నేపాల్ మధ్య పెట్టుబడులను మరింత విస్తృత పర్చనుంది. ఈ ఒప్పందం ప్రకారం, రెండు దేశాలు తమ ప్రాంత ద్రవ్యాల (యువాన్ మరియు నేపాల్ రుపీ) ఉపయోగంతో రెండు సరిహద్దులలో జరిగే వాణిజ్యం మరియు సాధారణ వాణిజ్య కార్యకలాపాలను పరిష్కరించుకోనున్నాయి.

## వంతెన నిర్మాణం పై ప్రాథమిక అధ్యయనం కోసం చైనా మాల్దీవుల అవగాహన ఒప్పందం

చైనా, మాల్దీవులు దేశాల ప్రభుత్వాలు, 2 డిసెంబర్ 2014న ప్రతిపాదిత వంతెన నిర్మాణం పై ప్రాథమిక అధ్యయనం కోసం అవగాహన ఒప్పందం పై సంతకం చేశాయి. ఈ వంతెన అంతర్జాతీయ విమానాశ్రయాన్ని మరియు మాల్దీవుల రాజధాని మాలె ను కలుపనుంది.

ఈ అవగాహన ఒప్పందం పై, మాల్దీవుల గృహ శాఖ మంత్రి మొహమద్ ముయిజ్ మరియు చైనా ఎకనామిక్ కమర్షియల్ కౌన్సెలర్స్ ఆఫీస్ ప్రిన్సిపాల్ యుంగ్ వుంజియంగ్ సంతకాలు చేశారు.

వంతెన నిర్మాణం పై పరిశోధన, తదనంతర సాధ్యత లెక్కింపుల విశ్లేషణ మరియు డిజైన్ లకు ఈ అవగాహన ఒప్పందం ప్రామాణికం కానుంది. తొలుత ఒక ప్రాథమిక అధ్యయనం, ప్రాజెక్ట్ సాధ్యత అధ్యయనం మరియు డిజైన్ ప్రణాళిక పై ఇరు దేశాలు చర్చలు జరిపి, ఆర్థిక భారాన్ని భరించనున్నాయి. ఈ ప్రాజెక్టు చైనా మాల్దీవులు దేశాల మధ్య ధృడమైన అనుబందాన్నినెలకొల్పనుంది.

**అంతర్జాతీయ విభాగంలోని మరిన్ని విషయాలను తెలుసుకునేందుకు ఇక్కడ క్లిక్ చేయండి.**

# జాతీయం|భారత్-NATIONAL|INDIA

## మదన్ మోహన్ మాలవ్య నేషనల్ మిషన్ ఆన్ టీచర్స్ అండ్ టీచింగ్ ను ప్రారంభించిన ప్రధాని మోదీ

భారత ప్రధాని నరేంద్ర మోదీ, 25 డిసెంబర్ 2014న మదన్ మోహన్ మాలవ్య నేషనల్ మిషన్ ఆన్ టీచర్స్ అండ్ టీచింగ్‌ను ప్రారంభించారు. ప్రధాని మోదీ ఈ మిషన్ ను వారణాసిలోని బనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో ప్రారంభించారు.ఈ మిషన్ ను 900 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో, 12వ పంచవర్ష ప్రణాళికలో ప్రవేశపెట్టారు. ఇది ఉపాధ్యాయులు మరియు అన్ని భోధనాంశాలను గూర్చి వివరించనుంది. ఈ మిషన్, నిపుణులైన ఉపాధ్యాయుల నియామకం, భోధన రంగంలోకి ప్రతిభ గల అభ్యర్థులను ఆకర్శించడం మరియు బడులలో, కళాశాలల్లో భోధన నాణ్యతా ప్రమాణాలను పెంచడం వంటి అంశాలను పరిగణించనుంది. ఈ మిషన్ మరో వైపు, నిర్దేశించిన దీర్ఘకాలిక లక్ష్యాలను అధిగమించడం కోసం పనితీరు ప్రమాణాలను మరియు ఉన్నతస్థాయి సదుపాయాలను రూపొందించనుంది. తద్వారా ఈ చర్యల ద్వారా విద్యారంగంలో సమూల మార్పులను తీసుకురానుంది.

కేంద్ర మానవవనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ పరిధిలోని ఈ మిషన్, విద్యారంగంలో సమూల మార్పులు మరియు అభివృద్ధికై అన్ని అంశాల పై పనిచేయనుంది. ఈ మిషన్, విద్య యొక్క విభాగాలైన స్కూల్స్ ఆఫ్ ఎడ్యుకేషన్ (కేంద్రీయ విశ్వవిద్యాలయాలు), సెంటర్స్ ఫర్ ఎక్సలెన్స్ ఫర్ కరికులం అండ్ పెడగాజీ) ఇంటర్ యూనివర్సిటీ సెంటర్స్ ఫర్ టీచర్స్ ఎడ్యుకేషన్, నేషనల్ రిసోర్స్ సెంటర్ ఫర్ ఎడ్యుకేషన్, సెంటర్స్ ఫర్ అకాడెమిక్ లీడర్ షిప్ అండ్ ఎడ్యుకేషన్ మేనేజ్మెంట్, ఇన్నోవేషన్స్, అవార్డ్స్, టీచింగ్ రిసోర్స్ గ్రాంట్, వర్క్ షాప్ అండ్ సెమినార్స్ మరియు సబ్జెక్ట్ నెట్వర్క్స్ ఫర్ కరికులర్ రెన్యువల్ అండ్ రిఫార్మ్స్ పై దృష్టి సారిస్తుంది.

ప్రధాని నరేంద్ర మోదీ బనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో, ఈ మిషన్ తోపాటు ది కాంపస్ కనెక్ట్ వై ఫై ను ప్రారంభించారు. ఆయన ది ఇంటర్ యూనివర్సిటీ సెంటర్ ఫలకాన్ని ఆవిష్కరించి, 'వారణాసి మహోత్సవ్' ను ప్రారంభించారు.

## భారత, బంగ్లాదేశ్ సరిహద్దులో కంచెను మూడు నెలల్లో పూర్తిచేయాలని సుప్రీంకోర్టు ఆదేశం

సుప్రీంకోర్టు, భారత, బంగ్లాదేశ్ సరిహద్దులో కంచె నిర్మాణాన్ని మూడు నెలల్లో పూర్తిచేయాలని 17 డిసెంబర్ 2014న కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. అస్సాం గుండా బంగ్లాదేశీల అక్రమ చొరబాట్లను నియంత్రించడం కోసం ఈ కంచెను త్వరగా నిర్మించాలని ఈ అత్యున్నత ధర్మాసనం ఆదేశాలను జారీ చేసింది. ఇప్పటివరకు అక్రమంగా భారతదేశంలోకి వచ్చిన బంగ్లాదేశీలను తిరిగి పంపించాలని కూడా ఈ కోర్టు కోరింది. ఈ విషయమై, బంగ్లాదేశ్ ప్రభుత్వంతో చర్చలు జరపాలని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

**సుప్రీంకోర్టు బెంచ్ తన 70-పేజీల తీర్పులో సూచించిన చర్యలను తెలుసుకునేందుకు ఇక్కడ క్లిక్ చేయండి.**

## NPPA నియంత్రణలోనికి 52 కొత్త మందులను తీసుకువచ్చిన కేంద్ర ప్రభుత్వం

కేంద్ర ప్రభుత్వం, అత్యవసర మందుల ధరలపై తనిఖీ చేయడానికి నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ (NPPA) నియంత్రణలోనికి 52 కొత్త మందులు తీసుకువచ్చింది. ఈ నిర్ణయం 11 డిసెంబర్ 2014 న NPPA నోటిఫికేషన్ ద్వారా తెలియజేసింది. సాధారణంగా వాడే కొన్ని మందులను మరియు యాంటీబయాటిక్స్ అలాగే క్యాన్సర్ మరియు చర్మంవ్యాధుల చికిత్సకు ఉపయోగించే మందులతో కలిపి మొత్తం 52 మందులపై ధరల నియంత్రణ యంత్రాంగాన్ని నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ (NPPA)కు అప్పగించారు.

**నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ (NPPA) గురించి తెలుసుకునేందుకు ఇక్కడ క్లిక్ చేయండి.**

### మరిన్ని ప్రాముఖ్య జాతీయవార్తలకు ఇక్కడ క్లిక్ చేయండి.

# న్యూస్ క్యాప్సూల్ -NEWS CAPSULE

## యష్ చోప్రా స్మారక పురస్కారాన్ని అందుకున్న అమితాబ్ బచ్చన్

బాలీవుడ్ చిత్ర నటుడు, సూపర్ స్టార్ అమితాబ్ బచ్చన్ 23 డిసెంబర్ 2014న 'యష్ చోప్రా స్మారక పురస్కారాన్ని' అందుకున్నారు. ముంబైలో జరిగిన ఈ కార్యక్రమంలో, ఆయన మహారాష్ట్ర రాష్ట్ర గవర్నర్ సి విద్యాసాగర్ రావు చేతులమీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. అమితాబ్ బచ్చన్ ఈ పురస్కారాన్ని అందుకున్న రెండవ వ్యక్తి. ఇంతకుముందు2013వ సంవత్సరంలో ఈ అవార్డును గానకోకిల లతా మంగేష్కర్ అందుకున్నారు.

**పూర్తి వివరాలకు** [**ఇక్కడ క్లిక్ చేయండి.**]

## డిసెంబర్ 24న జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం నిర్వహణ

దేశవ్యాప్తంగా 29వ జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని, 24 డిసెంబర్ 2014వ తేదీన జరుపుకున్నారు. వినియోగదారుల ఉద్యమ ప్రాముఖ్యతను తెలిపి, వారి హక్కులు మరియు బాధ్యతల పట్ల చైతన్యం కల్పించడం కోసం ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. కన్స్యూమర్స్ ప్రొటెక్షన్ అండ్ యాక్షన్ కమిటి (సిపిఏసి), ఈ రోజున ప్రజలకు ఉచితంగా ఫిర్యాదుల పత్రాలను, సమాచార పత్రాలను మరియు ఇతర వినియోగదారుల హక్కుల సాహిత్యాన్ని పంపిణి చేసింది.

## అటల్ బిహారి వాజ్ పెయి మరియు పండిట్ మదన్ మోహన్ మాలవ్యలకు భారతరత్న అవార్డు

భారతదేశ మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పెయి మరియు స్వాతంత్ర సమరయోధుడు పండిట్ మదన్ మోహన్ మాలవ్య(మరణాంతరం) భారతరత్న అవార్డును అందుకోనున్నారు. భారతదేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'భారతరత్న'ను వీరిద్దరికీ ఇవ్వనున్నట్లు కేంద్ర ప్రభుత్వం 24 డిసెంబర్ 2014న ప్రకటించింది. ఇప్పటివరకు 43 మంది ఈ పురస్కారాన్ని అందుకున్నారు. 2013లో మాజీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ మరియు శాస్త్రవేత్త సి.ఎన్.ఆర్ రావు వారి రంగాల్లో చేసిన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డును అందుకున్నారు.

**పూర్తి వివరాలకు** [**ఇక్కడ క్లిక్ చేయండి**]

## EXACTO: గాలిలో తన దిశ మార్చుకోగల బుల్లెట్

**ఎక్స్ ట్రీం అక్యురసి టాస్కుడ్ ఒర్డనన్స్**(EXACTO) అనేది దాని లక్ష్యాన్ని చేరుకునేందుకు గాలిలో దిశ మార్చుకోగలిగే ఒక**0.50 క్యాలిబర్ రౌండ్ బుల్లెట్**. US రక్షణ శాఖ డిఫెన్స్ అడ్వాన్స్డ్ రీసెర్చ్ ప్రాజెక్ట్స్ ఏజెన్సీ (DARPA) యొక్క సాంకేతిక అభివృద్ధి దశ-II ముగింపు సందర్భంగా ఇటీవల బహిర్గతమవగా ఇది ఇటీవల వార్తలలోకి ఎక్కింది. ఈ రెండో దశలో డిజైన్ పరీక్ష, ఏరో-చోదనం నియంత్రణల సమన్వయాన్ని, విద్యుత్ ఆధారాలు, ఆప్టికల్ మార్గదర్శకత్వ వ్యవస్థలు, మరియు సెన్సార్లు అంశాలుగా ఉన్నాయి

**పూర్తి వివరాలకు** [ఇక్కడ క్లిక్ చేయండి]

## 2014 సాహిత్య అకాడమీ అవార్డుల ప్రకటన

దేశవ్యాప్తంగా సాహిత్యంలో విశేష సేవలు అందించిన 22 మంది ప్రముఖులకు సాహిత్య అకాడమీ అవార్డులను 19 డిసెంబర్ 2014న ప్రకటించారు. 9 మార్చి 2015న జరగనున్న అకాడమీ వార్షికోత్సవ వేడుకల్లో ఈ పురస్కారాల ప్రదాన కార్యక్రమం ఉంటుందని అకాడమీ కార్యదర్శి కె.శ్రీనివాసరావు న్యూఢిల్లీలో వెల్లడించారు.

2014 సంవత్సరానికి గాను, **ఎనిమిది కవిత్వ పుస్తకాలు, ఐదు నవలలు, మూడు వ్యాసాల,మూడు చిన్న కథలు, ఒక సాహిత్య విమర్శ, ఒక స్వీయచరిత్ర మరియు ఒక నాటకం** సాహిత్య అకాడెమీ అవార్డులు గెల్చుకున్నాయి.

**పూర్తి జాబితా మరియు వివరాలకు** [ఇక్కడ క్లిక్ చేయండి]

## డిసెంబర్ 18న ప్రపంచవ్యాప్తంగా మైనారిటీ హక్కుల దినోత్సవం నిర్వహణ

ప్రపంచవ్యాప్తంగా డిసెంబర్ 18వ తేదిని మైనారిటీ హక్కుల దినోత్సవంగా నిర్వహించారు. మైనారిటీలకు తమ హక్కుల పట్ల అవగాహన కల్పించడం కోసం ఈ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ రోజున భారతదేశంలో మరియు ప్రపంచ స్థాయిలో, ప్రభుత్వాలు మరియు ఎన్.జీ.ఓలు మైనారిటీ ప్రజల హక్కుల కోసం ఏర్పాటైన నూతన అభివృద్ధి కార్యక్రమాలు మరియు విధానాల పై చర్చావేదికలను నిర్వహించాయి.
**మైనారిటీ హక్కుల దినోత్సవం గురించి పూర్తి వివరాలకు** [ఇక్కడ క్లిక్ చేయండి]

## 2014 ప్రపంచ సుందరిగా ఎంపికైన దక్షిణాఫ్రికా సుందరి రోలిన్ స్ట్రాస్

14 డిసెంబర్ 2014న, 121 దేశాల సుందరీమణులు పాల్గొన్న ప్రపంచసుందరి పోటీలో దక్షిణాఫ్రికాకు చెందిన రోలిన్ స్ట్రాస్ 2014 ప్రపంచ సుందరి కిరీటాన్ని దక్కించుకుంది. లండన్‌లోని ఎక్సెల్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో జరిగిన 2014 ప్రపంచసుందరి తుది పోటీల్లో విజేతగా నిలిచిన రోలిన్ స్ట్రాస్ వయస్సు 22 ఏళ్ళు.

దక్షిణాఫ్రికాలో వైద్య విద్యను అభ్యసిస్తున్న ఈ సుందరి తన అందచందాలు సమాధానాలతో న్యాయనిర్ణేతలను ఆకర్షించింది. 2013 ప్రపంచసుందరి విజేత ఫిలిప్పీన్స్‌కు చెందిన మేగన్ యాంగ్ కొత్త ప్రపంచ సుందరికి కిరీటం అలంకరిస్తూ.'నీ మార్గంలో ఎదురయ్యే ఏ సవాలునైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండు' అని సలహా ఇచ్చారు.

## డిసెంబర్ 10న విశ్వవ్యాప్తంగా మానవ హక్కుల దినోత్సవం నిర్వహణ

10 డిసెంబర్ 2014న మానవ హక్కుల దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా నిర్వహించారు. 2014 మానవ హక్కుల దినోత్సవం యొక్క థీమ్ 'మానవ హక్కులు 365'. ఈ థీమ్, సంవత్సరంలో ప్రతి రోజు మానవ హక్కులు మరియు ప్రతి ఒక్కరూ ప్రాథమిక మానవ హక్కు కలిగి ఉండాలనే ఆలోచనతో పెట్టబడింది. ఒకేరకమైన ఆదర్శాలు మరియు విలువలు కలిగి ప్రపంచమంతా ఒకే సమాజంగా కలిసి ఉండేలాగున ప్రతి ఒక్కరికి, ప్రతిచోటా, అన్ని సమయాల్లోనూ మానవ హక్కులను పూర్తిస్థాయిలో ఆస్వాదించాలనే ప్రాథమిక ప్రతిపాదనతో ఈ దినోత్సవం జరుపుకున్నారు.యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ 10 డిసెంబర్ 1948న మానవ హక్కుల సార్వత్రిక ప్రకటన (UDHR)ను ఎంచుకున్న కారణాన్ని గౌరవించటానికి ప్రతిఏట డిసెంబర్ 10న ఈ దినోత్సవం నిర్వహిస్తారు.

ఉన్నత స్థాయి రాజకీయ సమావేశాలు నిర్వహణ మరియు మానవ హక్కుల సమస్యలకనుగుణంగా సాంస్కృతిక కార్యక్రమాలు మరియు ప్రదర్శనలు లాంటి రెండు తరహాలు ఈ దినోత్సవం గుర్తించబడింది.

**న్యూస్ క్యాప్సూల్ లోని మరిన్ని వార్తలకు ఇక్కడ క్లిక్ చేయండి.**

JAGRAN జోష్
పరీక్ష సిద్ధపాటు సులభతరం
No.1 Indian Education Website

# ఆర్థిక రంగం-ECONOMY

## ఐ.ఎఫ్.సి.ఐ లో ప్రభుత్వ వాటాను 51 శాతానికి పెంచడానికి ఆమోదం తెలిపిన కేంద్ర క్యాబినెట్

కేంద్ర క్యాబినెట్ ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఐ.ఎఫ్.సి.ఐ)లో ప్రభుత్వ వాటాను 51 శాతానికి పెంచడానికి ఆమోదం తెలిపింది.

కేంద్ర ప్రభుత్వం యొక్క 60 కోట్ల రూపాయల విడుదలతో షేర్ హోల్డర్ల నుండి ప్రిఫరెన్స్ షేర్ల సముపార్జన (కొనుగోలు)తో ప్రభుత్వ వాటాను పెంచనున్నారు. ఈ నిర్ణయంతో , భారతదేశంలో అతి పురాతన ఆర్థిక సంస్థ అయిన ఐ.ఎఫ్.సి.ఐ ప్రభుత్వ రంగ కంపెనీ గా మారనుంది.

ఇప్పటివరకు ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఐ.ఎఫ్.సి.ఐ)లో, కేంద్ర ప్రభుత్వ షేర్ హోల్డింగ్ వాటా 47.93 శాతం గా ఉంది. దాంతో ఐ.ఎఫ్.సి.ఐ, కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 2(45)ను అనుసరించి ప్రభుత్వ కంపెనీ కాలేదు.

## తేయాకు అభివృద్ధి మరియు ప్రోత్సాహ పథకం అమలుకు ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటి ఆమోదం

ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటి (సిసిఈఏ) 10 డిసెంబర్ 2014న తేయాకు అభివృద్ధి మరియు ప్రోత్సాహ పథకం అమలుకు ఆమోదం తెలిపింది. ఈ పథకాన్ని, 12వ పంచవర్ష ప్రణాళికలో భాగంగా అమలు పర్చనున్నారు.

క్యాబినెట్ కమిటి ఈ పథకం అమలు కోసం 1425 కోట్ల రూపాయల ప్రాజెక్టు ఔట్ లే ను ప్రకటించింది. తేయాకు అభివృద్ధి మరియు ప్రోత్సాహ పథకాన్ని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వశాఖ ప్రతిపాదించింది. ఈ పథకం, ప్రధానంగా తేయాకు రకాల అభివృద్ధికి తోడ్పాటును అందించి, ఉత్పత్తిని పెంచే సాంకేతికతల అభివృద్ధి మరియు తేయాకు నాణ్యతను పెంచడం కోసం రూపొందించబడింది. ఈ పథకం దేశీయ, విదేశీ విపణిలో భారత తేయాకు కు ప్రోత్సాహం కల్పించి అమ్మకాలను పెంచనుంది.

**అంశాల వారీగా ఈ 1425 కోట్ల రూపాయల ప్రాజెక్టు పూర్తి వివరాలకు ఇక్కడ క్లిక్ చేయండి.**

jagranjosh.com

## రక్షణ, రైల్వే రంగాల్లో సవరించిన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విధానాన్ని ప్రకటించిన ఆర్.బి.ఐ

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, 8 డిసెంబర్ 2014న రక్షణ, రైల్వే రంగాల్లో సవరించిన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్.డి.ఐ) విధానాన్ని ప్రకటించింది.

ఆగస్ట్ 2014లో పారిశ్రామిక విధానం మరియు ప్రమోషన్ శాఖ (డిఐపిపి) చేత సవరించబడిన అంశాల ప్రకారం, రక్షణ రంగంలో విదేశీ పెట్టుబడుల గరిష్ఠ పరిమితిని 49 శాతానికి పెంచారు. రైల్వే మౌలికరంగంలో, దీనిని 100 శాతానికి అనుమతించారు.

**రైల్వే రంగంలో సవరించబడిన మార్గదర్శకాలకు** **ఇక్కడ క్లిక్ చేయండి.**

## 2013 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల ) సవరణ (బిల్లుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం

భారత ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర క్యాబినెట్ 2 డిసెంబర్ 2014న ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల (సవరణ) బిల్లు 2013కు ఆమోదం తెలిపింది. ఈ బిల్లు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల యాక్ట్, 1976 కు సవరణలు చేయనుంది.

ఈ బిల్లు వల్ల ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల మూలధనం పెరగడం తోపాటు, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు మరియు స్పాన్సర్ బ్యాంకుల మధ్య షేర్ హోల్డింగ్ ఫ్లెక్సిబిలిటీ పెరగనుంది.

**ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల (సవరణ) బిల్లు, 2013 గురించి తెలుసుకునేందుకు** **ఇక్కడ క్లిక్ చేయండి.**

**డిసెంబర్ నెలలో జరిగిన మరిన్ని ఆర్థిక విశేషాలను తెలుసుకునేందుకు** **ఇక్కడ క్లిక్ చేయండి**

jagranjosh.com

# క్రీడలు -SPORTS

## రియో 2016 ఒలింపిక్స్, పారాలింపిక్ క్రీడల మస్కట్ల నామకరణం

రియో డి జనేరియోలో జరిగే 2016 ఒలింపిక్స్, పారాలింపిక్ క్రీడల మస్కట్ల కు వినిసిస్ మరియు టామ్ అనే పేర్లను ఎంపిక చేశారు. తొలుత మస్కట్లను ఆవిష్కరించిన తర్వాత ఈ పేర్లను, గత మూడు వారాలుగా జరిపిన పబ్లిక్ ఓటింగ్ లో వచ్చిన ఫలితాలను ఆధారంగా చేసుకుని 14 డిసెంబర్ 2014న ప్రకటించారు.

**పూర్తి వివరాలకు ఇక్కడ క్లిక్ చేయండి.**

## 2014 అంధుల క్రికెట్ వరల్డ్ కప్ గెల్చిన భారత అంధుల క్రికెట్ టీం

7 డిసెంబర్ 2014న భారత అంధుల క్రికెట్ జట్టు, డిఫెండింగ్ ఛాంపియన్లు పాకిస్తాన్ ను ఓడించి 2014 అంధుల క్రికెట్ ప్రపంచ కప్ (BCWC) నాలుగో ఎడిషన్ టైటిల్ ను గెలుచుకుంది. భారత అంధుల క్రికెట్ జట్టుకు శేఖర్ నాయక్ సారధ్యం వహించారు. దక్షిణాఫ్రికాలోని కేప్‌టౌన్ లోని వర్లీ విల్సన్ క్రికెట్ గ్రౌండ్ లో జరిగిన ఫైనల్ మ్యాచ్ లో తొలుత బాటింగ్ చేసిన పాకిస్తాన్ నిర్ణీత 40 ఓవర్లలో ఏడు వికెట్లకు 389 పరుగులు సాధించగా, భారత జట్టు 39.4 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి 392 పరుగులు చేసి విజయాన్ని అందుకుంది.

పూర్తి వివరాలకు ఇక్కడ క్లిక్ చేయండి.

**మరిన్ని క్రీడావార్తలు తెలుసుకునేందుకు ఇక్కడ క్లిక్ చేయండి**

jagranjosh.com

# సైన్స్ మరియు టెక్నాలజీ -SCIENCE AND TECHNOLOGY

## శ్రీహరికోట నుండి జీఎస్ఎల్వీ మార్క్-III-Xను విజయవంతంగా ప్రయోగించిన ఇస్రో

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో), క్రూ మోడ్యుల్ అట్మోస్ఫియరిక్ రీఎంట్రీ ఎక్స్పరిమెంట్ (CARE) ను మోసుకెళ్తున్న అత్యంత బరువైన జీఎస్ఎల్వీ మార్క్-III రాకెట్ ను 18 డిసెంబర్ 2014న శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ రీసెర్చ్ సెంటర్ నుండి నింగిలోకి పంపింది. మొత్తం జీఎస్ఎల్వీ-3 రాకెట్ బరువు 630.58 టన్నులు. నాలుగు టన్నుల బరువుకు వాతావరణ స్థిరత్వాన్ని గుర్తించేందుకు మరియు క్రూ మాడ్యూల్ యొక్క పునః ప్రవేశం లక్షణాలు అధ్యయనం చేయడం ఈ 155 కోట్ల రుపాయిల విలువైన మిషన్ యొక్క లక్ష్యంగా ఉంది. ఇది కేవలం ప్రయోగాత్మకమైనదేనని ఇస్రో శాస్త్రవేత్తలు వెల్లడించారు.

వ్యోమగాముల క్రూ (CARE)తో కూడిన జీఎస్ఎల్వీ మార్క్-III-X రాకెట్ సతీష్ ధావన్ స్పేస్ రీసెర్చ్ సెంటర్ యొక్క రెండవ లాంచ్ పాడ్ నుండి ఎగసిపోయింది. వ్యోమగాముల క్రూ 126 కిలోమీటర్ల ఎత్తులో దానినుండి విడిపోయి తిరిగి భూవాతావరణంలోనికి రావడాన్ని పరీక్షించారు. 3 పారాచూట్ల సాయంతో ఈ క్రూ మాడ్యూల్ తిరిగి భూమికి చేరుకుంది. అండమాన్ కు సమీపంలోని ఇందిర పాయింట్ వద్ద దీనిని కోస్ట్ గార్డ్స్ కనుగొన్నారు.

ఈ ప్రయోగం ముందు అనుకున్న వంటి అన్ని ఈవెంట్లను పూర్తిచేస్తూ 20 నిమిషాల పాటు కొనసాగింది. ఈ ప్రయోగాత్మక పరీక్ష విజయవంతంగా పూర్తికావడంతో అంతరీక్షంలోకి మానవులను పంపే సామర్థ్యం భారతదేశానికి పెరగనుంది, అంతేకాకుండా, అంతరీక్షంలోకి తీసుకువెళ్ళగలిగే భారతదేశ భార సామర్థ్యం రెట్టింపు కానుంది.

**జిఎస్ఎల్వి ఎంకె-III-X యొక్క ప్రాముఖ్యత0**

• ఇది 4500-5000 కిలోల బరువున్న ఇన్సాట్-4 తరహా భారీ కమ్యూనికేషన్ ఉపగ్రహాలను ప్రయోగించే విషయంలో భారతదేశానికి స్వీయశక్తిపై ఆధారపడేందుకు సహాయం చేస్తుంది.

• ఇది భారతదేశాన్ని మల్టి డాలర్ల వాణిజ్య ప్రయోగ మార్కెట్ లో పోటీపడే సామర్థ్యాన్ని విస్తరించేందుకు ఉపయోగపడుతుంది.

### భారత సమాచార ఉపగ్రహం జీ శాట్-16 పరీక్ష విజయవంతం

ఫ్రెంచ్ గయానాలోని కౌరౌ స్పేస్ పోర్ట్ నుండి భారత సమాచార ఉపగ్రహం జీ శాట్-16, 7 డిసెంబర్ 2014న నింగికెగిసింది. ఈ ఉపగ్రహాన్ని ఏరియేన్ కు చెందిన యూరోపియన్ ఏరియేన్ -5 లాంచ్ వెహికల్ విఏ 221 ద్వారా ప్రయోగించారు.
కర్ణాటకలోని హసన్ లో గల ఇస్రో మాస్టర్ కంట్రోల్ ఫెసిలిటీ (ఎం.సి.ఎఫ్) కేంద్రం ఉపగ్రహం యొక్క సిగ్నల్ ను పొందింది. ఈ ఉపగ్రహాన్ని 12 డిసెంబర్ 2014న జియోస్టేషనరీ కక్ష్యలో ప్రవేశపెట్టనున్నారు.
ఈ ఉపగ్రహం యొక్క పరీక్షను తొలుత 5 డిసెంబర్ 2014న చేపట్టాలని నిర్ణయించగా, వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో వాయిదా వేశారు.
**భారత సమాచార ఉపగ్రహం జీ శాట్-16 గురించి తెలుసుకునేందుకు ఇక్కడ క్లిక్ చేయండి.**

### ప్రపంచంలో అత్యంత వేగవంతమైన 2డి కెమెరాను అభివృద్ధి చేసిన పరిశోధకులు

ప్రొఫెసర్ జీన్ కే బీర్ నేతృత్వంలోని పరిశోధకులు, ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన 2డి కెమెరాను అభివృద్ధి చేశారు. వాషింగ్టన్ విశ్వవిద్యాలయం యొక్క నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ బయోమెడికల్ ఇమేజింగ్ అండ్ బయోఇంజనీరింగ్ కు చెందిన ఈ పరిశోధకులు ఈ డి కెమెరాను అభివృద్ధి చేశారు. ఈ పరిశోధనకు సంబంధించిన అంశాన్ని 3 డిసెంబర్ 2014న 'జర్నల్ నేచర్' పత్రికలో ప్రచురించారు.

**పూర్తి వివరాలకు ఇక్కడ క్లిక్ చేయండి.**

**సైన్స్ మరియు టెక్నాలజీలో జరుగుతున్న రోజువారి అభివృద్ధిని సమగ్రంగా తెలుసుకునేందుకు ఇక్కడ క్లిక్ చేయండి.**

jagranjosh.com

JAGRAN జోష్
పరీక్ష సిద్ధపాటు సులభతరం
No.1 Indian Education Website

# కార్పొరేట్ -CORPORATE

## రేడియో సిటీని కొనుగోలు చేసిన జాగరణ్ ప్రకాషణ్ లిమిటెడ్

మీడియా సంస్థ జాగరణ్ ప్రకాషణ్ లిమిటెడ్, 16 డిసెంబర్ 2014న మ్యూజిక్ బ్రాడ్కాస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ను కొనుగోలు చేసింది. మ్యూజిక్ బ్రాడ్కాస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ (ఎంబిపిఎల్) సంస్థ ప్రముఖ రేడియో సిటీ ఎఫ్.ఎం స్టేషన్ ను నిర్వహిస్తుంటుంది. ఈ కొనుగోలు విలువ తెలియరాలేదు. ఈ సముపార్జన వల్ల, రేడియో సిటీ కొనుగోలుతో మీడియా రంగంలో జాగరణ్ ప్రకాషణ్ లిమిటెడ్ యొక్క స్థానం సుస్థిరమయ్యి, మరింత మెరుగుపడనుంది.

ఇటీవలి కాలంలో సుస్థిర వృద్ధిని సాధించిన రేడియో వ్యాపారం రానున్న సంవత్సరాల్లో 18 శాతం మొత్తం వార్షిక వృద్ధి రేటు (సిఏజిఆర్)ను సాధించనుంది. ప్రచురణ రంగంలో ప్రసిద్ధిగాంచిన జాగరణ్ ప్రకాషణ్ లిమిటెడ్, హిందీ దినపత్రిక దైనిక్ జాగరణ్ తోపాటు ఇతర ప్రచురణలైన మిడ్ డే, నైదునియా, ఐ-నెక్స్ట్, సిటీ ప్లస్ మరియు పంజాబీ జాగరణ్ లను నిర్వహిస్తుంది.

## 'బ్యాంక్ ఆప్ కి ముట్టి మే ' నినాదంతో మొబైల్ బ్యాంకింగ్‌ను ప్రారంభించిన హెచ్ సి బ్యాంకు. ఎఫ్.డి.

హెచ్.డి.ఎఫ్.సి బ్యాంకు, 16 డిసెంబర్ 2014న మొబైల్ బ్యాంకింగ్ సదుపాయం 'బ్యాంక్ ఆప్ కి ముట్టి మే' ను ప్రారంభించింది. ఈ సదుపాయం, మొబైల్ ఫోన్ ను ఒక బ్యాంకు శాఖగా మార్చనుంది. ఈ సదుపాయం ద్వారా వినియోగదారులు, రోజువారీ అవసరమయ్యే 75 రకాల ఆర్థిక లావాదేవీలను చేసుకోగలరు. ఇందులో ఆర్థికపరమైన లావాదేవీలు మరియు ఇతర సేవలు కూడా అందుబాటులో ఉండనున్నాయి.
హెచ్.డి.ఎఫ్.సి బ్యాంకు, భారతదేశంలో ఇలాంటి విస్తృత సదుపాయాలను అందించనున్న తొలి బ్యాంకుగా గుర్తింపు పొందనుంది. హెచ్.డి.ఎఫ్.సి బ్యాంకు ఈ బ్యాంకింగ్ సదుపాయాలను, స్మార్ట్ ఫోన్ మరియు ఇంటర్నెట్ సదుపాయం కలిగిన బేసిక్ ఫోన్లలో అందించనుంది. ఇంటర్నెట్ లేని ఫోన్లలో సంక్షిప్త సందేశా(ఎస్ఎంఎస్)ల బ్యాంకింగ్ ద్వారా మిస్డ్ కాల్ బ్యాంకింగ్ ద్వారా కూడా హెచ్.డి.ఎఫ్.సి బ్యాంకు ఈ సేవలను అందించనుంది.
**'బ్యాంక్ ఆప్ కి ముట్టి మే' గురించి ఇక్కడ క్లిక్ చేయండి.**

## ఈ కామర్స్ పోర్టల్‌ను ప్రారంభించిన కో ఆప్టెక్స్

ది తమిళనాడు హ్యాండ్ లూం (చేనేత) వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ (కో ఆప్టెక్స్ ) 15 డిసెంబర్ 2014న తన ఆన్‌లైన్ షాపింగ్ పోర్టల్‌ను ప్రారంభించింది. కో ఆప్టెక్స్, ఈ పోర్టల్ ద్వారా విభిన్న రకాల సిల్క్ మరియు కాటన్ చీరలను ఆన్‌లైన్ వినియోగదారులకు అందుబాటులో ఉంచనుంది.

ఈ ఆన్‌లైన్ షాపింగ్ పోర్టల్‌ను, తమిళనాడు చేనేత శాఖ మంత్రి ఎస్.గోకుల ఇందిరా, చెన్నైలో ప్రారంభించారు. ఈ కామర్స్ పోర్టల్‌ను ప్రారంభించడం ద్వారా కోఆప్టెక్స్ తన వ్యాపార విస్తృతిని మరింత ఎక్కువగా పెంచుకోనుంది.ఈ ఆన్‌లైన్ షాపింగ్ పోర్టల్ ప్రారంభోత్సవం సందర్భంగా కో ఆప్టెక్స్, 500 రూపాయలు, 1000 రూపాయలు మరియు 2000 రూపాయల నగదు బహుమతి పథకాన్ని ప్రారంభించింది.

**తమిళనాడు హ్యాండ్ లూం వీవర్స్** **కోఆపరేటివ్ సొసైటీ (కో ఆప్టెక్స్ )**

## అమెరికన్ ఎక్స్ప్రెస్ సౌజన్యంతో భారతదేశపు మొదటి పారదర్శక క్రెడిట్ కార్డును ఆరంభించిన ఐసిఐసిఐ బ్యాంక్

12 డిసెంబర్ 2014న ఐసిఐసిఐ బ్యాంక్ పారదర్శక (ట్రాన్స్పరెంట్) డిజైన్ తో మరియు ప్రత్యేకంగా ఉండే భారతదేశం యొక్క మొదటి క్రెడిట్ కార్డును ఆరంభించింది. **ఐసిఐసిఐ బ్యాంక్ కోరల్ అమెరికన్ ఎక్స్ప్రెస్ క్రెడిట్ కార్డు** అని ఈ కార్డుకి నామకరణం చేసారు. అమెరికన్ ఎక్స్ప్రెస్ సహకారంతో ICCI బ్యాంక్ జెమ్స్టోన్ కలెక్షన్ లో భాగంగా ఈ కార్డు ఉంది.

ఈ క్రొత్త క్రెడిట్ కార్డు, ఇప్పటివరకు ఉన్న ప్లాస్టిక్ క్రెడిట్ కార్డులకున్న అన్ని లక్షణాలను కలిగియుండి, వాటికి భిన్నంగా పారదర్శకత (ట్రాన్స్పరెంట్) కలిగి ఉంటుంది. సాధారణంగా ఇప్పుడున్న ప్లాస్టిక్ క్రెడిట్ కార్డులపైన కార్డు హోల్డర్ యొక్క పేరు ఫోటో, సంతకం మరియు బార్ కోడ్ వంటి వివరాలు ఉండి అపారదర్శక కలిగి ఉంటాయి.

పూర్తి వివరాలకు ఇక్కడ క్లిక్ చేయండి.

## 3000 కోట్ల రూపాయలతో 540 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంటును చేజిక్కించుకున్న టాటా పవర్

టాటా గ్రూప్ నకు చెందిన టాటా పవర్, 10 డిసెంబర్ 2014న మహారాష్ట్రలో 540- మెగావాట్ల సామర్థ్యం గల థర్మల్ పవర్ ప్లాంటును 3000 కోట్ల రూపాయలతో చేజిక్కించుకుంది. టాటా పవర్, ఈ థర్మల్ పవర్ ప్లాంటును, ఐ.ఆర్.బి ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రోమోటర్స్ నుండి కొనుగోలు చేసింది. ఈ కొనుగోలుతో టాటా పవర్ తన విద్యుదుత్పత్తి సామర్థ్యాన్ని8885 మెగావాట్లకు పెంచుకోనుంది.

ఇప్పటివరకు, భారతదేశంలో అతిపెద్ద ప్రైవేట్ రంగ విద్యుదుత్పత్తి సంస్థగా ఉన్న టాటా పవర్ ఉత్పత్తిలో కొరత కారణంగా అదానీ గ్రూప్ తర్వాతి స్థానాన్ని పొందింది. అదానీ గ్రూప్ మొత్తం 11040 మెగావాట్ల విద్యుదుత్పత్తి సామర్థ్యాన్ని కలిగి ఉంది.

## నైరుతి ఆసియాకు శామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ అధ్యక్షునిగా హ్యున్ చిల్ హోంగ్ నియామకం

శామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ 10 డిసెంబర్ 2014న, తన నైరుతి ఆసియా కేంద్ర కార్యాలయ అధ్యక్షుడిగా హ్యున్ చిల్ హోంగ్ ను నియమిస్తున్నట్లు ప్రకటించింది. హోంగ్ గత అధ్యక్షుడు బి.డి పార్క్ స్థానంలో వెంటనే ఈ పదవీ బాధ్యతలను చేపట్టనున్నారు. బి.డి.పార్క్, దక్షిణకొరియా కేంద్ర కార్యాలయంలో సేల్స్ & మార్కెటింగ్ ఫర్ డిజిటల్ అప్లయెన్సెస్ బిజినెస్ విభాగ అధిపతిగా వ్యవహరించనున్నారు.

హోంగ్, నైరుతి ఆసియా దేశాలైన ఇండియా, నేపాల్, బంగ్లాదేశ్ మరియు శ్రీలంకలో అన్ని శామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ వ్యాపారాల్ని పర్యవేక్షించనున్నారు. హ్యున్ చిల్ హోంగ్, గతంలో శామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ లాటిన్ అమెరికా విభాగ అధ్యక్షుడిగా మూడేళ్ళపాటు పనిచేశారు.

**శామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ గురించి క్లుప్తంగా** తెలుసుకునేందుకు ఇక్కడ క్లిక్ చేయండి.

## ఫ్యూచర్ గ్రూప్ భాగస్వామ్యంతో స్టైల్ అప్ అనే క్రెడిట్ కార్డును విడుదల చేసిన ఎస్ బ.ి ఐ కార్డ్స్.

స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్.బి.ఐ) కార్డ్స్, 3 డిసెంబర్ 2014న ఫ్యూచర్ గ్రూప్ భాగస్వామ్యంతో స్టైల్ అప్ అనే క్రెడిట్ కార్డును విడుదల చేసింది. ఫ్యూచర్ గ్రూప్ కు చెందిన ఫ్యాషన్ యట్ బిగ్ బజార్ భాగస్వామ్యంతో ఈ కో బ్రాండడ్ క్రెడిట్ కార్డును విడుదల చేసింది. ఎఫ్.బి.బి అనేది ఫ్యూచర్ గ్రూప్ యొక్క ఫ్యాషన్ డెస్టినేషన్.

ఈ కార్డు, ఫ్యాషన్ వస్త్రోత్పత్తుల పై జీవిత కాలంపాటు 10 శాతం తగ్గింపును కల్పిస్తుంది.

ఈ కో బ్రాండడ్ స్టైల్ అప్ కార్డ్, 500 రూపాయల ప్రారంభ బహుమతితో లభ్యమవుతుంది. అంతేకాకుండా వినియోగదారులు బిగ్ బజార్ కేంద్రంలో జరిపే ప్రతి కొనుగోలు పై 10 రెట్లు రివార్డులను పొందుతారు.

**ఫ్యూచర్ గ్రూప్ గురించి తెలుసుకునేందుకు** ఇక్కడ క్లిక్ చేయండి.

**కార్పొరేట్ విభాగంలోని ప్రాముఖ్య విషయాలను తెలుసుకునేందుకు ఇక్కడ క్లిక్ చెయ్యండి.**

# పర్యావరణం మరియు జీవావరణ వ్యవస్థ-ECOLOGY & ENVIRONMENT SCIENCE

## సుందర్బన్ అడవుల శుద్ధీకరణకు అంతర్జాతీయ నిపుణుల బృందం

ఐక్యరాజ్యసమితి, 18 డిసెంబర్ 2014న సుందర్బన్స్ అడవుల్లో చమురును తొలగించడం కోసం బంగ్లాదేశ్ కు అంతర్జాతీయ నిపుణుల బృందాన్ని పంపింది. బంగ్లాదేశ్ ప్రభుత్వ అభ్యర్ధన మేరకు, ఐక్యరాజ్యసమితి తన విభాగం, యునైటెడ్ నేషన్స్ డిజాస్టర్ అసెస్మెంట్ అండ్ కోఆర్డినేషన్ బృందాన్ని బంగ్లాదేశ్ కు పంపింది.

ఈ ఐక్యరాజ్యసమితి బృందం, ప్రమాద పునరుద్ధరణ మరియు నష్ట నివారణ చర్యలలో బంగ్లాదేశ్ ప్రభుత్వానికి సంపూర్ణ సహకారాల్ని అందించనుంది. ఈ బృందంలో బ్రిటన్, యూరోపియన్ యూనియన్, ఫ్రాన్స్ మరియు యునైటెడ్ స్టేట్స్ లకు చెందిన నిపుణులు ఉన్నారు. వీటితోపాటు సుందర్బన్స్ ప్రాంతం గుండా నౌకల రాకపోకల పై నిషేధం విధించాలని ఐక్యరాజ్యసమితి, బంగ్లాదేశ్ ను కోరింది.

ప్రపంచంలో అతిపెద్ద మడ అడవులైన సుందర్బన్స్ లోని షేలా నది (బంగ్లాదేశ్) సమీపంలోని మొంగ్లా వద్ద9 డిసెంబర్ 2014న 350000 లీటర్ల ఫర్నేస్ చమురును మోసుకెళ్తున్న కంటైనర్ ను మరో నౌక ఢీకొనడం వల్ల నదిలో చమురు పొర్లింది.నౌక నుండి పొర్లిన ఈ చమురు, 350 చదరపు కిలోమీటర్లు విస్తరించి ఇర్రవడ్డీ, గాంజెస్ డాల్ఫిన్లకు మరియు రాయల్ బెంగాల్ పులులకు ముప్పుగా పరిణమించింది. ఈ నౌకల ప్రమాదం (ఢీకొనడం) సుందర్బన్స్ లోని మూడు సంరక్షణాలయాలలో డాల్ఫిన్ల కోసం ప్రత్యేకంగా కేటాయించబడిన ఒక సంరక్షణాలయంలో జరిగింది. ఈ సంరక్షణాలయం6000 డాల్ఫిన్లకు ఆవాసం. 10000 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న సుందర్బన్స్ ప్రాంతం, యునెస్కో ప్రపంచ వారసత్వ సంపద ప్రదేశాల జాబితాలో చోటు దక్కించుకుంది. బంగ్లాదేశ్ మరియు భారత్ మధ్య ఉన్న ఈ ప్రాంతం నదులు మరియు కాలువలను కలిగి ఉంది.

## వాతావరణ మార్పుల పై మొబైల్ అప్స్ ప్రాజెక్టును ప్రారంభించిన WWF ఇండియా

వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్ – ఇండియా (డబ్ల్యూ.డబ్ల్యూ.ఎఫ్ ఇండియా) 10 డిసెంబర్ 2014న వాతావరణ మార్పుల పై మొబైల్ అప్స్ ప్రాజెక్టును విడుదల చేసింది. 'క్లైమేట్ చేంజ్: ఏ సిటిజెన్ సైన్స్ ప్రోగ్రాం ఫర్ స్కూల్స్ ఇన్ మెట్రో అనే ఈ ప్రాజెక్టు హైదరాబాద్ కు చెందిన ఎల్.వి ప్రసాద్ కంటి పరిశోధన సంస్థ సహకారంతో ఏర్పాటు చేయబడింది.ఈ ప్రాజెక్టు ద్వారా విద్యార్థుల్లో, జీవవైవిధ్యం పట్ల చైతన్యాన్ని కల్పించి, పర్యావరణం పట్ల ఆసక్తిని పెంచడం అనేది ప్రధాన లక్ష్యం.
ఈ ప్రాజెక్టులో భాగంగా నగరంలో కనబడే పక్షులు, సీతాకోకచిలుకలు మరియు చెట్ల పై మూడు మొబైల్ అప్లికేషన్లను ఆవిష్కరించారు. ఈ మొబైల్ అప్లికేషన్లు 12 డిసెంబర్ 2014 నుండి అందుబాటులోకి రానున్నాయి. ఈ మొబైల్ అప్లికేషన్ల

ఆలోచనను లేడీబర్డ్ ఎన్విరాన్మెంటల్ కన్సల్టింగ్ (ఎల్ఈసి)కు చెందిన వి.శుభలక్ష్మి ప్రతిపాదించి అభివృద్ధి చేశారు. వీటి ద్వారా ముంబై, న్యూఢిల్లీ, హైదరాబాద్ మరియు కోల్ కతా నగరాల్లో వినియోగదారులకు జీవవైవిధ్యానికి సంబంధించిన సమాచారం సులభంగా లభ్యమవనుంది.

ఈ ప్రాజెక్టులో మొబైల్ అప్లికేషన్లతోపాటు 'అర్బన్ ఐ నేచర్ వాచ్ చాలెంజ్' అనే స్కూల్ సిటిజెన్ సైన్స్ ప్రోగ్రాం కూడా ఉండనుంది. ఈ ప్రోగ్రాం కింద హైదరాబాదు నగరానికి చెందిన 40 స్కూళ్ళ విద్యార్థులు తమ ప్రాజెక్టు వర్కులో భాగంగా జీవవైవిధ్య అధ్యయనాన్ని చేపట్టవచ్చు.

## మానవ ప్రేరిత పారిశ్రామిక వ్యర్థాలవల్ల మహాసముద్రాలు అమ్లీకరణం

మానవ ప్రేరిత పారిశ్రామిక మరియు వ్యావసాయిక ప్రక్రియలు గణనీయంగా మహాసముద్రం అమ్లీకరణానికి కారణమవుతున్నాయి. 28 నవంబర్ 2014న సైన్స్ మ్యగజెన్ తాజా సంచికలో ప్రచురించిన ఇంక్రీసింగ్ అంత్రోపోజెనిక్ నైట్రోజెన్ ఇన్ నార్త్ పసిఫిక్ ఓషన్ (ఉత్తర పసిఫిక్ మహాసముద్రం లో పెరుగుతున్న మానవజన్య నత్రజని) పేరుతో ఒక అధ్యయనం వెల్లడించడం ద్వారా ఈ విషయం బయటకు వచ్చింది.

ఈ అధ్యయనం ప్రకారం, ఈశాన్య ఆసియా నుండి ఇటీవలి రియాక్టివ్ నత్రజని యొక్క మానవ ఉద్గారాలు పెరుగుదల వల్ల ఉత్తర పసిఫిక్ మహాసముద్రం యొక్క ఎగువ సముద్రంలో నైట్రేట్ (n) గాఢతలో గుర్తించదగిన పెరుగుదలకు దారితీశాయి.

**అధ్యయనం యొక్క ప్రధాన గమనికలకు ఇక్కడ క్లిక్ చేయండి.**

## యునైటెడ్ కింగ్డమ్ లో మొదటి జీవ ఇంధన ఆధారిత బస్సు ప్రారంభం

మానవ మరియు ఆహార వ్యర్థాల నుండి తీసిన ఇంధనంతో నడిచే బస్సు యునైటెడ్ కింగ్డమ్ లో ప్రారంభమైంది. ఈ బయో-వేస్ట్ తో నడిచే బస్సు యునైటెడ్ కింగ్డమ్ తో మొదటిది. మొదటగా, దాని సేవను బ్రిస్టల్ మరియు బాత్ మధ్య ప్రారంభించారు. పట్టణాలు మరియు నగరాల్లో కలుషిత ఉద్గారాలు తగ్గించేందుకు ఒక స్థిరమైన మార్గాన్ని అందించేందుకు ఈ బస్సు సేవ ఉపయోగపడుతుందని ఇంజనీర్లు భావిస్తున్నారు.

ఈ 40 సీట్లు బయో-బస్సు, మానవ నిరుపయోగ వస్తువులు మరియు మురుగు ఆహార వ్యర్థాలను నుంచి రూపొందించబడిన ఇంధనంతో నడుస్తుంది, ఇది సాంప్రదాయ డీజిల్ ఇంజిన్ల కంటే తక్కువ ఉద్గారాలు ఉత్పత్తి చేసి పట్టణ గాలి నాణ్యతను మెరుగుపరిచేందుకు సహాయపడుతుంది. పునరుత్పాదక మరియు స్థిరమైన వ్యర్థ ఉత్పత్తుల పై నడిచే ఈ బస్సులో, పూర్తి ట్యాంక్ తో 300 కిలోమీటర్ల వరకు ప్రయాణం చేయవచ్చు. ఈ జీవ-ఇంధనాన్ని, GENeco సంస్థ నిర్వహిస్తున్న బ్రిస్టల్ సువెజ్ ట్రీట్మెంట్ వర్క్స్ సంస్థ ఉత్పత్తి చేసింది.

**పర్యావరణం మరియు జీవావరణ వ్యవస్థ గురించిన మరింత సమాచారం కోసం ఇక్కడ క్లిక్ చేయండి**

# రాష్ట్రం-STATE

## జార్ఖండ్ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా రఘువర్ దాస్ ప్రమాణ స్వీకారం

జార్ఖండ్ నూతన ముఖ్యమంత్రిగా రఘువర్ దాస్ 28 డిసెంబర్ 2014న రాంచీలో ప్రమాణ స్వీకారం చేశారు. జార్ఖండ్ రాజధాని రాంచీలోని బిర్సాముండా ఫుట్‌బాల్ స్టేడియంలో రఘువర్ దాస్ చేత జార్ఖండ్ రాష్ట్ర గవర్నర్ సయ్యద్ అహ్మద్ ప్రమాణ స్వీకారం చేయించారు.81 స్థానాలు ఉన్న జార్ఖండ్ రాష్ట్ర శాసనసభకు, 25 నవంబర్ నుండి 20 డిసెంబర్ 2014 వరకు అయిదు దశలలో ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (భాజపా), 81 శాసనసభ స్థానాలకు గాను అత్యధికంగా 37 శాసనసభ స్థానాలను గెల్చుకుని, అతిపెద్ద పార్టీగా ఆవిర్భవించింది. దాంతో భారతీయ జనతా పార్టీ (భాజపా) ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

## 2014 జార్ఖండ్ శాసనసభ ఎన్నికల ఫలితాల విడుద ల

భారత ఎన్నికల సంఘం (ఈసీ), 23 డిసెంబర్ 2014న 2014 జార్ఖండ్ శాసనసభ ఎన్నికల ఫలితాలను విడుదల చేసింది. ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (భాజపా), 81 శాసనసభ స్థానాలకు గాను అత్యధికంగా 37 శాసనసభ స్థానాలను గెల్చుకుని అతిపెద్ద పార్టీగా ఆవిర్భవించింది.

జార్ఖండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) 19 శాసనసభ స్థానాలను పొంది రెండవ స్థానంలో నిలిచింది.


**2014 జార్ఖండ్ శాసనసభ ఎన్నికల ఫలితాల వివరాలకు,** **ఇక్కడ క్లిక్ చేయండి.**

## తెల్ల రేషన్ కార్డుదారులకు సంక్రాంతి కానుకగా ఉచిత పౌష్టికాహారం ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

తెల్ల రేషన్ కార్డుదారులకు సంక్రాంతి కానుకగా పౌష్టికాహారం ఉచితం ఇవ్వనున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 23 డిసెంబర్ 2014న ప్రకటించింది.

తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు అరకిలో కందిపప్పు, బెల్లం, అరకిలో పామాయిల్, 100 గ్రాముల నెయ్యి, అరకిలో బెల్లం, కేజీ శనగలు, కేజీ గోధుమ పిండి ఉచితంగా పంపిణీ చేయనున్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వంపై 280 కోట్ల రూపాయిలు ఖర్చు చేయనుంది. ప్రభుత్వ నజరానాతో 1.30 కోట్ల తెల్లకార్డు దారులు ఈ ప్రయోజనం పొందనున్నారు.

# FEEDBACK


Provide us with your feedback of the Ebook by mailing at
feedback@jagranjosh.com
This will help us serve you in a better way.